అల్లుడు లంచగొండి కాడు. అందు ట్టుకోలేకపోతున్నారు. ఆ కాలేష్టాడు ఆపైన రు. శ్రీవేణికి అర్థమయ్యేలా పరిస్థితులు వివరించి ప్పాలని నిర్ణయించుకున్నారు.

తనదీ అదే పరిస్థితి కదా. కరెంటు బిల్లుకైనా వస్తుందని ప్రక్కనున్న రెండు గదులూ అద్దెకిద్దామని అడ్వాన్సు కూడా తీసుకున్నారు. ఇప్పుడీ సామాన్లు ఎక్కడ పెట్టించాలో అర్థం కాలేదు.

ఇంతలో ఇంటి ముందు వ్యాన్ ఆగిన శబ్దం. అద్దెకు తీసుకున్నవాళ్ళు సామాన్లు తెచ్చేశారు. ఏం చెయ్యాలో అర్థంగాక అలాగే నిలబడిపోయారు నాయుడుగారు.

**-ఎం.ఎల్.సూర్యకాంతం (ఎ.వీరవరం)**

---

# కోరిక ఫలించింది

**రామారావుతో ఫోన్‌లో మ ట్లాడుతున్న నేను అతని మాటలు విని నివ్వె పోయాను. నేను తిరిగి ఏదో అనబోయేంతల ఫోన్ పెట్టేశాడు. రామారావు ఎప్పుడూ ఇం తే! పూర్తిగా ఏదీ చెప్పనీడు.**

రామారావు అన్న మాటలు మననం చేసుకోసాగేను. ఇవాళ సాయంకాలం ఐదు గంటలకి ఓల్డ్ హోమ్‌కి వెళ్తున్నాడట! ఆ సమయానికి మంచి ముహూ ర్తం ఉందట. అందుకే నాకు రమ్మని ఫోన్ చేశాడు. నేను చాలా విభ్రాంతికి గురయ్యాను వాడి మాటలు విని. అయితే ఆ కంఠంలో ఎక్కడా ఆదుర్దాగానీ, కంగారుగానీ లేదు. రామారావు మనస్తత్వం తెలిసిన వాడిని కాబట్టి నాకు అది వింతగా అనిపించలేదు.

రామారావు నా చిన్ననాటి మిత్రుడు. చిన్నప్పటి నుండి ఇద్దరం ఒకే క్లాసులో చదువుకున్నాం. పెద్దయ్యాక కూడా మా మధ్య స్నేహాను బంధం తెగిపోలేదు. ప్రస్తుతం రిటైరైన మేమిద్దరం ఒకే ఊళ్లో స్థిరపడ్డాం.

రామారావు కొడుకులిద్దరూ ప్రయోజకులు. ఒకడు ఇంజనీరైతే, రెండోవాడు డాక్టర్! పైగా ఇద్దరూ ఈ ఊళ్లోనే ఉంటున్నారు. ఒక్కగానొక్క కూతురికి మంచి సంబంధం చూసి పెళ్లిచేసి పంపించాడు. మంచి ఇల్లు కూడా కట్టుకున్నాడు. ఇలా తన బాధ్య న్నీ సర్వీసులో ఉండగానే తీర్చేసుకున్నాడు. అయితే ఆర్నెల్లక్రితం భార్య గతించడంతో ఒంటరివాడయ్యాడు.

రామారావు మనస్థితి నాకు బాగా తె సు. ఎన్ని సమస్యలున్నా చిరునవ్వుతో మాట్లాడతాడు. కి ఎన్ని ఇబ్బందులున్నా ఎదుటివారికి సహాయపడటా వెనుకాడడు.

అయితే ఇలా ఎందుకు జరిగిందో లా జరిగిందో నాకు అంతుబట్టలేదు. ఎందుకంటే రావ వు కొడుకులిద్దరూ తండ్రిమాట జవదాటని వాళ్లు. ళ్లకి తెలుసు తమని చదివించటానికి తండ్రి ఎంత పడ్డాడో, ఎన్ని త్యాగాలు చేసాడో. అయితే పెళ్లయ్యాక ళ్ల ప్రవర్తనల్లో ఏమైనా తేడా వచ్చిందేమో!

రామారావు ఒకసారి తన ఆఫీసులో నిచేసి రిటైరైన వెంకట్రావుగురించి చెప్తూ చాలా బాధపడ్డాడు.

"వెంకట్రావు చూడరా! తన తమ్ముళ్లనందర్నీ పైకి తెచ్చి, తన కొడుకులిద్దర్నీ పెద్దచేసి పై చదువులు చదివించాడు. అందరూ మంచి ఉద్యోగాల్లో ఉన్నా, రెక్కలొచ్చిన పక్షుల్లా ఎగిరిపోయారు. తన స్వార్థం చూసుకోక, తనకేమీ మిగుల్చుకోలేక, భార్యపోయిన తర్వాత ఒంటరివాడయ్యాడు పాపం! కొడుకులిద్దరి వద్దా ఆర్నెల్లపాటు వంతులవారీగా ఉంటున్నాడు. ఆదరణ, ఆప్యాయత కరువై, కోడళ్ల సూటిపోటి మాటలతో మానసికంగా కూడా గాయపడ్డాడు. వాడి గురించి తలచుకుంటే నా గుండె తరుక్కుపోతోందిరా" అన్నాడు నిట్టూరుస్తూ.



"కొందరి జీవితాలు అంతేరా! వాడికా అదృష్టం లేదు. నీ పిల్లలైతే రత్నాలు, నిన్ను పువ్వుల్లో పెట్టి చూస్తారు. నాకూ ఏ లోటూ లేదనుకో ఆ దేవుడి దయవల్ల" అన్నాను నేను.

కానీ అంత త్వరగా రామారావు పరిస్థితి కూడా ఇలా అవుతుందని అనుకోలేదు నేను. ఆమధ్య నా వద్ద ఓ ఇరవై వేలు అర్జంటుగా కావాలని అడిగి తీసుకెళ్లినప్పుడు కూడా నాకు ఏమీ తెలియపర్చలేదు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడన్న మాట. నిన్నటికి ఇవాళ్టికి ఎంత తేడా? రోజులెప్పుడూ ఒకేలాగా ఉండవు- మనసులోనే బాధగా మూలిగాను.

రామారావు కొడుకులిద్దరికీ నా దగ్గర చాలా చనువు ఉంది. వాళ్లకి ఎల్లాగైనా నచ్చజెప్పాలి. వీలైతే మందలించాలి. ఈ ఆలోచనలతోనే నేను చాలాసేపు పరధ్యానంగా గడిపాను.

ఆలోచనలతో సాయంత్రం ఐదు గంటలెప్పుడయిందో నాకు తెలియలేదు. నేను హడావుడిగా బయలుదేరాను రామారావు చెప్పిన అడ్రెస్‌కి.

ఆటోకి డబ్బులిచ్చి దిగాను.

అదో రెండంతస్థుల బిల్డింగ్. చాలా హడావుడిగా ఉంది. నా వయసు వాళ్లు, వృద్ధులు చాలామంది అక్కడ ఉన్నారు.

అక్కడ రామారావుని సులభంగానే కలుసుకున్నాను. నేననుకున్నట్లు రామారావు విచారంగా ఏమీ లేడు. పైపెచ్చు చాలా ఉత్సాహంగా ఉన్నాడు. పక్కన రామారావు కొడుకులిద్దరూ, వెంకట్రావు కూడా ఉన్నారు.

"రారా! నీకోసమే ఎదురుచూస్తున్నాను! ముహూర్తం మించిపోతోంది పూజకి" అన్నాడు.

ఒక్క క్షణం నాకేమీ అర్థంకాలేదు.

"అంకుల్! రండి. ఇక్కడ కూర్చోండి" అంటూ నాకు కూల్‌డ్రింక్ అందించి కుర్చీ చూపించాడు రామారావు పెద్దకొడుకు.

నాకు ఇదంతా చాలా ఆశ్చర్యంగా వుంది.

కొద్దిసేపట్లో పూజ మొదలైంది.

పూజ అయిన తరువాత రామారావు నా దగ్గరకొచ్చి కూర్చున్నాడు.

"చూశావురా! మొత్తానికి నా కోరిక ఫలించింది. వెంకట్రావు లాంటి నిర్భాగ్యుల్ని ఆదుకోవడమెలా అని చాలా రోజుల్నుంచి ఆలోచిస్తున్నాను. అప్పుడు నేను ఓ వృద్ధాశ్రమం ఎందుకు నెలకొల్పకూడదని అనిపించింది. మొత్తానికి నా శ్రమ ఫలించింది. నా అబ్బాయిలిద్దరూ నాకు మంచి సహకారం అందించారు. రిటైర్‌మెంట్‌లో వచ్చిన డబ్బులన్నీ కూడా ఇందుకోసమే వెచ్చించాను. మరికొందరు సహృదయుల సహకారం కూడా అందింది. ఇప్పుడు నాకు చాలా తృప్తిగా వుంది" అన్నాడు.

ఈ మాటలు విన్న నాకు కళ్లు చెమర్చాయి! వాడిని మనసారా అభినందించాను.

నా చేతనయిన సహాయ సహకారం అతనికి అందించాలని ఆ క్షణమే నేను మనసులో అనుకున్నాను.

**-డి.వి.డి.ప్రసాద్ (బలంగీర్-ఒరిస్సా)**